ANDHRA JYOTI VIJAYAWADA Regd No. R. 14.

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones (4212) (4141)

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122843

పంపుటి 14
సంచిక 105

విజయవాడ, అక్టోబర్ 16 1973 మంగళవారం

4 పేజీలు
16 పైసలు

కనపడుటలేదు

కోటేశ్వరరావు-వయస్సు 23 సంలు ఎత్తు 5'-4" ఎదువు P.U.C. చదువుకున్నాడు మతి స్థిమితం లేదు 29-8-73 తేదీన ఇంటి నుండి తెల్లటి షర్టు, పాంట్లు, లైట్ ఎరుపురంగు ప్యాంటుతో వెళ్ళిపోయినాడు అచూకీ తెలిసి అప్పగించినవారికి తగిన రీతిగా బహుమతి ఇవ్వబడును దాబూ! నీ కోసం చేస్తు. మీ అమ్మ. నీ భార్య బాలా బహుతహలాడుచున్నాము. నీవు ఎక్కడున్నా నీ అడ్రసు తెలియు జరచిన తిరిగి వచ్చుటకు సైకము పంపగలము. ఇట్లు

కాటాబత్తుల సూర్యనారాయణ. క్లర్కు. చీరాల కోవరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్. చీరాల, ప్రకాశం జిల్లా.
10-10-73

ఎలెక్ట్రో స్టాట్

మీ విలువైన కాలాన్ని డబ్బును వృధాచేయకండి !
తప్పక ఇచ్చులో అతిస్వల్ప వ్యవధిలో మీ దస్తావేజులు. రశీదులు సర్టిఫికేట్లు, లీగల్ డాక్యుమెంట్లు ఇంకిపోరు లైసెన్సులు లేక ఏ ఇతర రాతపుచేయబడిన లేక టైప్‌రైటర్‌తోగాని, పెన్సిలుతోగాని వ్రాయబడిన పత్రాలకైనా కాపీలు కావలసిన 5 నిముషాలలో ఎలెక్ట్రో స్టాట్ పద్ధతిన తయారుచేసి ఇవ్వగలము ఈ విధంగా తయారుచేసిన కాపీలకు గుర్తింపు సంతకాలు అవసరంలేదు వివరాలకు :
ఫోటో ఫ్రాష్, ఎలెక్ట్రో స్టాట్ వాటర్‌మార్కింగ్ సెంటర్!
8-1-428 రాష్ట్రపతిరోడ్. నరేంద్రరావు. ఫోన్ : నెం. 77293

సిరియా రంగంలో సౌదీ అరేబియా సేనల ప్రవేశం

సినాయ్‌లోని దూరప్రాంతాలవైపు ఈజిప్టు బలాల పురోగమనం

ఘురాబ్ హార్బర్‌పైన, రెండు పట్టణాలపైన ఇజ్రాయెల్ బాంబింగ్

పశ్చిమాసియా యుద్ధ రంగం, అక్టోబర్ 15 — పశ్చిమాసియాలో అరబ్బులకు, ఇజ్రాయెల్‌కు మధ్య యుద్ధం ప్రారంభమై నేటికి పది రోజులు అయింది. ఈ రోజున ఈ జిప్షియన్ సేనలు, మొత్తం ఘర్షణ ప్రాంతంలో కొత్త రంగాలను స్వాధీనపరచుకున్న దరిమిలా సినాయ్ ఎడారిలోని శత్రు స్థావరాలవైపు పెద్ద ఎత్తున టాంకులతో ముందుకు చొచ్చుకుపోతున్నాయి.

ఇవి యిలా వుండగా సిరియా, మూడు రంగాలలో ఇజ్రాయెలీల చొరబాట్లను తమ సేనలు త్రిప్పికొట్టినట్లు ప్రకటించింది.

పోతే ఇజ్రాయెలీ వైమానికాధికారవర్గం కైరో అనీస్ నుంచి ఒక ప్రకటన వెడుతూ ఈజిప్టు, సూయెజ్ సిందుకాలువద్ద ఈజిప్షియన్ కమాండోలకు స్థావరంగావున్న రాస్ ఘరాబ్ హార్బర్‌పై తన నౌకలుదాడి జరిపినట్లు తెలిపింది. పెక్కు ఈజిప్షియన్ బోట్లు తగులబడి పోయినట్లు. పెద్ద సంఖ్యలో మందుగుండు సామాగ్రి ధ్వంసం చేసినట్లు ప్రకటించాడు.

కయిరోనుంచి వెలువడే "అల్ అహ్రామ్" ఒకచోట్లలో, పెక్కుమంది ఇజ్రాయెలీ సాయుధ దళాలు తీవ్ర ప్రతిఘటన యిస్తున్నామని. కాని "ఈజిప్షియన్ సేనలు అన్నటికీ ఇంకా ముందుకు చొచ్చుకు పోగలుగుతూనే వున్నవని తెలిపింది.

మాయజ్ కాల్వవెంట వున్న మహమద్ అలీ కిలోమీటర్ల ప్రాంతాన్ని ఈజిప్టు స్వాధీనపరచుకొన్నట్లు వెల్లడి అవుతున్నదని ఇజ్రాయెలీ అంగీకరించింది. అయితే ఇజ్రాయెలీలు ఎర్పరచుకున్న కొత్త రక్షణశ్రేణిని ఈజిప్షియన్లు చేధించలేకపోయారని ఇజ్రాయెలీ వైమానికాధికారవర్గం ప్రకటనలో తెలిపింది.

సాయుధ శకటం పరశురం తగిలి ఏదన అబోయిమెడ్ ప్రెసిడెంట్ విలేకరి పారోకొన్ ప్రకటనశ్రేణిని చూచివచ్చాడు. కాని, ఇజ్రాయెలీలు అక్కడి నుం- మరింతగా ఉపసంహరించుకున్నట్లు ఎక్కడా సాక్ష్యం కనరాలేదు అయినప్పటికీ.

రొజల్లాబోరు అనంతరం టాంకులు సహాయంతో జెడ ఫైటరు 150 ఇజ్రాయెలీ టాంకులను ధ్వంసం చేసినట్లు, ఈజిప్షియన్ ప్రకటనలు తెల్పుతున్నాయి. కొగా తాము 200 ఈజిప్షియన్ టాంకులను నాశనం చేసినట్లు ఇజ్రాయెలీలు చెబుతున్నారు.

ఉత్తరసెక్టరు డెలా గోనపేమలో భీకర విమానయుద్ధం కొనసాగుతున్నట్టు ఈజిప్షియన్లు చెబుతున్నారు.

సిరియన్ రంగం వార్తలు

తమ సేనల అధికభాగం ఇప్పుడు డమాస్కస్‌కు 15 కిలోమీటర్ల దూరంలో మౌంట్ హెర్మన్ వున్నదని ఇజ్రాయెలీ చేసినప్రకటనను సిరియన్ ప్రతిపక్ష ప్రకటనలలో అసలు ప్రస్తావించనేలేదు.

"ఉత్తర, దక్షిణ మధ్య యుద్ధ రంగాలలో ఇజ్రాయెలీ దాడులను సమర్థవంతంగా త్రిప్పికొట్టాయని ఆ ప్రకటనలో వుంది

అదేవిధంగా తమ విమాన, పదాతి దళాలు అయిదు ఇజ్రాయెలీ విమానాలను కూల్చివేసినట్లు కూడా సిరియా ప్రకటించింది.

ఇంతవరకు అట్టిచుగా 520 ఇజ్రాయెలీ విమానాలను కూల్చివేసినట్లు చెబుతున్నారు. కాగా యుద్ధం ప్రారంభ దశలో ఇజ్రాయెలీ విమానాల సంఖ్య 483.

ఈజిప్షియన్ రంగంలో తమ యుద్ధవిమానాలు మూడు ఈజిప్షియన్ విమానస్థావరాలపై బాంబులు వేసినట్లు ఇజ్రాయెలీ ప్రకటించింది. ఇవి టూటా, ఎల్-మన్సూరా, ఎల్-పరియా స్థావరాలు ఇవి కయిరోకు దక్షిణ ఉత్తరంగా 80-160 కిలోమీటర్ల దూరంలో వున్నవని చెప్పాడు.

ఈజిప్షియన్ వైమానికాధికారవర్గం యుద్ధాన్ని అప్రతిహతంగా, దాటిగతంతో విస్తరిస్తున్నదని ఎదాతి. విమానాలకుమధ్య పూర్తి సమన్వయం సాధించారని 'అల్ అహ్రామ్' మిలిటరీ వ్యవహారాల విలేకరి వ్రాశాడు.

యుద్ధ విరమణ సాధనకోసం అమెరికా యత్నం

ఈ సమస్యను యుద్ధరంగం కన్నకు కన్పిస్తున్న సత్యం. రంగంలో ఇజ్రాయెలీలు కొత్తగా ఆధీనంలోకి తెచ్చుకున్న భూభాగాన్ని కూడా ఈజిప్షియన్ సేనలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి

ఇది ఇలా వుండగా యుద్ధ విరమణపై అధారపడిన త్రిపాక్షిక పరిష్కారం కోసం అమెరికా అలోచనలు చేస్తున్నదని కూడా "అల్ అహ్రామ్" వ్రాసింది

"పశ్చిమాసియా యుద్ధం మరింతగా ప్రజ్వరిస్తే ఎక్కడో ఇప్పుడు రష్యా, అమెరికాలమధ్య ఎప్పుడో వున్న ఉద్రిక్తతా సడలింపు వాతావరణం కొట్టుకు పోతుందేమోనని ఆందోళన కలదని. ఇది అమెరికన్ ప్రభుత్వం వైఖరిలో మార్పుకు కారణమని అ ఎత్తర వాఖ్యానించింది.

తమ లక్ష్యం. "శత్రువు ఆయువు పంచనను ధ్వంసం చేయడమే"ని ఈజిప్షియన్ వైమానికాధికారవర్గ ప్రకటన పేర్కొనగా, అక్రమిత భూభాగాలలో ప్రతి అంగుళాన్ని విముక్తి గావించడమే తమ తుది లక్ష్యం అని ప్రభుత్వం ప్రతినిధి ఒకడు అన్నాడు.

అమెరికాపై ఈజిప్టు ఫిర్యాదు

తమ పౌర ప్రాంతాలపై ఇజ్రాయెలీ జరిపిన దాడులలో అమెరికన్ బాంబులు వినియోగించడంవల్ల తీవ్రమైన ఈజిప్టు విప్లవ ప్రజలకు వైమానికి ఫిర్యాదు చేసింది.

ఇది అత్యంత మారణశక్తిగల బాంబులని పేర్కొన్నది.

ఇజ్రాయెలీ ఎంబసీ ఖాళీ

ఇటలీ రాజధాని రోమ్ నగరంలోని ఇజ్రాయెలీ ఎంబసీ ఖాళీచేయడం జరిగింది. రాయబార కార్యాలయం ఆవరణలో బాంబు ప్రేలవన్నదని ఎవరో అజ్ఞాతవ్యక్తి ఇచ్చిన ఫోన్‌లో చెప్పిన విమ్మట రోమ్ ఎలా జరిగింది

అరబ్బులకు జి.డి.ఆర్., మంగోలియాల మద్దతు

అరబ్బులకు తూర్పు జర్మనీ, మంగోలియాలు తమ మద్దతు ప్రకటించాయి.

చర్చలకై ఆరుగురు రాష్ట్ర నాయకులు ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 15—రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీ చర్చలలో పాల్గొనేందు అరుగురు ఆంధ్రప్రదేశ్ నాయకులు నేడు ఇక్కడి నుంచి ఢిల్లీ వెళ్ళారు

వారు, మాజీముఖ్యమంత్రులు శ్రీయుతులు సూర్యనారాయణరెడ్డి, జలగం వెంగళరావు, కె ప్రభాకరరెడ్డి, పి. పుష్పోత్తమరెడ్డి, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజారెడ్డి డిప్యూటీస్పీకర్ శ్రీ జానారెడ్డి రావు

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 17వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నవని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా అక్టోబర్ 13వ తేదీన మాట్లాడుతూ, ప్రజల ఇష్టాలకు తొలగింపడానికి ప్రజాస్వామ్య ఎజెండా సంయుక్తంగా ప్రతిపాదనలను ప్రారంభించకపోతే అతివాదులు పరిస్థితిని స్వప్రయోజనాల కోసం ఎలియోగించుకొనవలసి హెచ్చరించినట్లు అగర్లో వార్త.

పాల ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి

అయ్యా,

విజయవాడ పాల ప్రాజెక్టు పని ప్రారంభించిన నాటినుండి మీరు మాకందజేస్తున్న సహకారమునకు కృతజ్ఞులము పట్టణ ప్రాంతాలలో ఉత్పత్తి అవుతున్న పాలను వ్యవసాయ-హాలీకాని, పశువుకాపు రైతులేకాకుండా-లేక పెద్ద ఆసాములే కాకుండా మాకందజేస్తూ, పాల ప్రాజెక్టు యొక్క పరిస్థితులకు తగ్గట్టుగా మేము పనిచేయుటలేదు మీ ప్రయత్నాలు సహకారము అభినందనీయములే సందేహంలేదు ఇకముందు కూడా మీ పూర్తి సహకారమును మా కందజేయవలసినదిగా మనవి చేస్తున్నాము.

మనం యిప్పుడు అక్టోబరుమాసంలోకి వచ్చాము అంటే పాలఅధిక దిగుబడికాలం ప్రారంభమైనదన్న మాట కొద్ది వారములలో మనం చూస్తున్న విధమైనదా, కాని. ఈ సంవత్సరం పాల దిగుబడి ఆశించినంతగా అధికం కావడంలేదు ఇందుకు ముఖ్యంగా సమస్యలు 1972 నుంచి మార్చి 1973 వరకు జరిగిన అనావృష్టి అయితేనేమి, జనం ఎర్పరుతు తేనేమి లేక పాల ఉత్పత్తి, వ్యయము పెరిగి అయినా కొనసాగించవచ్చును. ఈ విషయమును దృష్టిలో ఉంచుకొనియే ప్రతి సంవత్సరము పాల దిగుబడి తక్కువ కాలంలో Lean season పంచే 10 పైసల పెంపుబాటే కాక మరి 18 పైసలమేరకు పెంచిన విషయం మీకు దరకు తెలిసినదే అందుచే ఈ సంవత్సరపు అధిక దిగుబడి కాలమునకు (Flush Season) అనగా ప్రస్తుతము అక్టోబరు 16 వ తేదీ నుంచి క్రింద్రటి సంవత్సరపు ఇదే కాలపు రేట్లపై గేదె పాలకు 16 పైసలు అధికంగా ఇస్తూ ప్రభుత్వంవారు ఉత్తర్వులను జారీ చేసినారు

పాల కొనుగోలు ధరలు

గేదె పాలు పెన్నుశాతం	1-10-72 నుండి 31-1-73 వరకు అమలులో యున్న రేటు రు. పై	16-10-73 నుండి 31-1-74 వరకు అమలులోకి వచ్చే రేట్లు రు. పై	క్రింద్రటి సంవత్సరపు రేట్లపై యిప్పటి పెరుగుదల పైసలు
1	2	3	4
6.0	0.84	1.00	16
6.1	0.86	1.02	16
6.2	0.88	1.04	16
6.3	0.90	1.06	16
6.4	0.92	1.08	16
6.5	0.94	1.10	16
6.6	0.96	1.12	16
6.7	0.98	1.14	16
6.8	1.00	1.16	16
6.9	1.02	1.18	16
7.0	1.04	1.20	16
7.1	1.06	1.22	16
7.2	1.08	1.24	16
7.3	1.10	1.26	16
7.4	1.12	1.28	16
7.5	1.14	1.30	16
7.6	1.16	1.32	16
7.7	1.18	1.34	16
7.8	1.20	1.36	16
7.9	1.22	1.38	16
8.0 మరియు అపైన	పై 0.1 శాతము పెన్ను శాతమునకు ఒక పైసా చొప్పున ఇవ్వబడును.		

అదే విధంగా ఆవుపాల కొనుగోలు ధరలలోగూడ క్రిందటి సంవత్సర అధిక దిగుబడి కాలపు రేట్లపై 8 పైసల నుండి 11 పైసల పెరుగు ధర యివ్వడము జరిగినది.

కనుక ఈ సంవత్సరపు అధిక దిగుబడి కాలమునకు 16-10-73 తేదీ నుండి అమలులోకి రానున్న రేట్లను పరిశీలిస్తే అవి గత సంవత్సరంలోని అధిక దిగుబడి కాలపు Flush Season రేట్లకంటే అధికముగా వుండడమే కాకుండా తక్కువ దిగుబడి కాలపు Lean Season) రేట్లకంటే గూడా హెచ్చుగా ఉండడం గమనించ వచ్చును. కాపున పాల ఉత్పత్తిదారులందరు ఈ సదవకాశమును వినియోగించుకొని పాల ఉత్పత్తిని పెంచి, మొత్తం పాలన్నియు పాలప్రాజెక్టుకు సరఫరా చేయవలెనని కోరుచున్నాము.

మీ సహకారమునకు మా కృతజ్ఞతాభివందనములు.

జనరల్ మేనేజర్,
పాలపొడి ఫ్యాక్టరీ, విజయవాడ 19

ఢిల్లీ పథకం అమలుకు ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నం

ప్రతిఘటించాలని ప్రజాసమితి కార్యవర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15—సర్వత్ర పథకాన్ని అమలుజరిపేందుకు ఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదానికి ఎన్ని ప్రయత్నం జరిగినా దానిని సమితి ప్రతిఘటించగలదని తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం నేడు చెప్పింది.

ఈ సమావేశానికి శ్రీ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. నవంబరు మొదటివారంలో అన్ని పార్టులవారు ఢిల్లీలో విద్యార్థులతో కలసి ఒక అఖిల తెలంగాణా సదస్సును ఏర్పాటుచేయాలనికూడా సమితి నిర్ణయించింది.

ఈ సమావేశానికి ప్రత్యేకాంధ్ర వాదనాయకుడు శ్రీ వి. రత్నసభాపతి కూడా హాజరైనారు

పథకాన్ని ప్రతిఘటించేందుకు జంటనగరాల విద్యార్థులతో ఒక సదస్సు ఏర్పాటుచేయాలని తెలంగాణా విద్యార్థి, యువజనుల కార్యవర్గం సంఘం కూడా నిర్ణయించింది.

పథకానికి మద్దతు

మరుక పేజీలో శ్రీ వి. రాజన్న అధ్యక్షతన జరిగిన వివిధ విద్యార్థిసంఘాల సమావేశం పథకాన్ని హర్షించుతూ తీర్మానించింది.

విజయవాడలో కిరాణాకొట్లుమూసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 15— అహార కల్తీ నిరోధక చట్టానికి నిరసనగా నేడు పట్టణంలోని సుమారు 200 కిరాణాకొట్లను 50 దాకా వ్యాపార సంస్థలను మూసివేశారు.

సిరియన్ కోస్తా పట్టణాలపై ఇజ్రాయెల్ బాంబులు

టెల్‌అవీవ్, అక్టోబర్ 15— ఇజ్రాయెలీ విమానాలు నేడు రెండు సిరియన్ కోస్తా నగరాలలోని ఇంధన నిల్వల ప్రాంతాలపై బాంబులు వేశాయని, పదాతి దళాలు సరిహద్దు పోరులు దిగాయని ఒక వైనిక ప్రకటనలో వుంది.

డమాస్కస్ రేడియో విడుదలచేసిన ఒక కథనం ప్రకటనలో, మధ్యధరా సముద్ర తీరంలోని లటాకియా టార్టస్ రేవులపై ఇజ్రాయెలీ జెట్ విమానాలు బాంబులు వేశాయని పేర్కొన్నది అయితే శత్రువులతో మా జెట్ ఫైటర్లు ముఖాముఖి పోరాటానికి దిగాయి మి. ఒక పాంటమ్ విమానాన్ని కూల్చాయని చెప్పింది.

క్రింద జరుగుతున్న పోరులో నిన్న రాత్రి సిరియా ఆక్రమించుకొన్న కొన్ని స్థావరాలను తిరిగి కైవసం చేసుకునేందుకు ఇజ్రాయెలీ ఎదురు దాడులు జరిపినవని చెప్పింది

యుద్ధ రంగానికి సౌదీ అరేబియా సేనల తరలింపు

రియాద్, అక్టోబర్ 15— గోలన్ పర్వతశ్రేణిపై పోరుసాగుతున్న యుద్ధంలో పాల్గొనేందుకు అక్కడికి సౌదీ అరేబియా సేనలు దిగవారంభించాయని విన్న రాజధాని రియాద్ దేశంలో అధికారవర్గాలు తెలిపాయి

ప్రభుత్వ స్వాతంత్ర్యయోధుడు కవ్వన రచయిత శ్రీ ఎస్. కె. శర్మ అక్టోబర్ 14వ తేదీన మరణించినట్టు బెంగుళూరు వార్త

"ఆహారదాన్యాల దిగుమతి ఇప్పుడు అవసరంలేదు"

క్లిష్టమైన ఆహార పరిస్థితిని అధిగమించ గలిగామని కేంద్రమంత్రి శ్రీ అహ్మద్ ప్రకటన

కలకత్తా అక్టోబరు 15— ఎన్నో క్లిష్టమైన ఆహార పరిస్థితిని దేశం అధిగమించగలిగినదని, ఇప్పుడు ఆహార ధాన్యాల దిగుమతి అవసరం వుండదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

గౌహతినుంచి న్యూఢిల్లీ తిరిగి వెడుతూ ఇక్కడి ఎమ్ఎస్ విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ శ్రీ అహ్మద్ ఈ విషయం చెప్పారు. వచ్చేసంవత్సరానికి కొత్త పంట కోతలు ప్రారంభమౌతాయని, కొన్ని ప్రాంతాలలో ధాన్యసేకరణ ఇప్పటికే మొదలైందని ఆయన చెప్పారు

రాష్ట్ర ఆహార వాణిజ్య సంస్థల్ని ఏర్పాటు చేయాలన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతిపాదనగురించి అడిగి ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం గనుక కొన్ని చర్యలను ప్రారంభిస్తే తాము ఆ సంస్థల ఏర్పాటుకు అడ్డుగా వుండబోమని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సేకరిణ కోటాను పూర్తి చేయడం కేంద్రం విధ్యలకు తప్పకోటా ఇవ్వాలి. కేంద్ర ఆహార వాణిజ్య సంస్థకు చెందిన విదుద్యోగులను ఉద్యోగులను చేర్చుకోవడం ఆ చర్యలలో అయిన చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ దుర్భిక్షంవల్ల బిహార్ బెంగాల్, ఒరిస్సాలలో కొన్ని ప్రాంతాలు దెబ్బతిన్నాయని శ్రీ అహ్మద్ చెప్పారు.

కేరళ ప్రభుత్వం 1972-73 వ సంవత్సరంలో లాటరీ టిక్కెట్ల అమ్మకం మంచి 52 లక్షల రూపాయలమేరకు లాభాలను సంపాదించినట్టు తిరువేంద్రం వార్త.

"కష్టాల నివారణకు సమన్వయకృషి కావాలి"

దేశ ప్రజలకు ప్రధాని ఇందిర విజ్ఞప్తి

కొంటార్లి అక్టోబరు 15— ప్రస్తుత సమస్యలన్నింటి దేశానికి విముక్తి కల్గించడానికి తలిపేట్టగా కృషిచేయాలని అన్ని వర్గాల ప్రజలకు ప్రధాని ఇందిర విజ్ఞప్తి చేశారు.

దేశప్రజలు ముఖ్యంగా పాత శేతిక విపుణులు, ఇంజనీర్లు, అర్థిక శాస్త్ర నిపుణులు, ఇంకా ఇతర రంగాలలో నిపుణులు క్రమబద్ధంగా కలసి కృషిచేస్తే దేశసమస్యలు పరిష్కారం కాగలవని అన్నారు.

90 కోట్లవ్యయంతో ఇక్కడ నిర్మించిన 120 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తూ ఆమె అలా సూచించారు.

కష్టించి పనిచేయాలని, దేశ అవసరాలు తీర్చడానికి పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులను హెచ్చు స్థాయికి తీసికొని పోవాలని ఆమె వివరించారు.

ఈ లక్ష్యాలు సాధించడానికి సమాజంలోని అన్ని వర్గాల మధ్య పర్వత ముఖమైన సహకారం వుండాలని అన్నారు.

పవర్ స్టేషన్‌లో నార్లు యూనిట్లు వున్నాయి

మిగిన యూనిట్స్ పూర్తి చేయడంలో జరుగుతున్న కృషిని అధికారులను అడిగి ప్రధాని తెలుసుకొన్నారు.

వార్సేలో లేబర్ పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు అసోసియేటెడ్ వార్త.

ఈ అడవిలోపాములు కప్పుకొక్కడ చస్తాయండీ!
మట్టగిడసల్లా పడేసడుగులు తేస్తాయండీ పాట్ల
కెయల్లా తుట్టలు తుట్టలు పేలుడు తుంటాయండీ
మరి ఎలుగు బంట్లని ఇలికర్వాలంటే-రెండో ఇక్కడే
కళ్లు బతకెలి కదండి! స్నేహభావంగానే వుంటాయండి
కెవీ కాటిలో కాటికెవేక లాతెవేరీ లాస్తేమటుకు నా జవాబుదారీ లేదండి

చిత్రకల్పన వారి
అందాలరాముడు
కలర్ టెక్నిక్

నిత్య సుమంగళి నీవమ్మా—
నీ పసుపు కుంకుమ చెదరనిదమ్మా
సమత చిత్ర వారి
ఇదాలోకం
కథ-మాటలు-పాటలు-కె. యస్. ప్రకాశరావు దర్శకత్వం-కె. చక్రపాణి
ఛాయాగ్రహణం-పి. యస్. వీరప్ప యాదేంద్ర-పి. భగవాన్
లక్ష్మీ పిక్చర్స్ రిలీజ్

వస్తా..... ఎల్లొస్తా
ముళ్ళ పుడొస్తా?...
లేపు సందేలకొస్తా!
పసందైన పాటలతో
ప్రేక్షక పుతంపలందుకుంటూన్న
చిత్రం!
తప్పక చూడండి!
రవికళామందిర్
మాయదారి
ముగ్గురు
శ్రీకృష్ణ-దత్తకవులు
ఆదుర్తి సుబ్బారావు
అద్భుతపూర్ణంగా

శ్రీరమేష్ నాయుడు
మధుర సంగీతం!
మళ్ళీ మళ్ళీ
వినాలని పించే
పాటలు గల చిత్రం!!
చూడండి!

కృష్ణ సమర్పణ
దేవుడు చేసిన
మనుషులు
కలర్
నిర్మాత: జి. హనుమంతరావు
దర్శకత్వం: వి. రామచంద్రరావు B.A.(లా)
నిర్వహణ: జి. ఆదిశేషగిరిరావు B.Sc.
ఆంధ్రా: తారకరామ లిలీజ్

1973 అక్టోబర్ 16 మంగళవారం	1973 అక్టోబర్ 17 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజ బహు పంచమీ రా॥ 12.26 రోహిణి మా॥ 2.19 వర్జ్యం: ఉ॥ 6.48 రా॥ 7.33	శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజ బహు షష్ఠి రా॥ 10.02 మృగశిర: పు॥ 12.44 వర్జ్యం: రా॥ 8.33 నుంచి 10.03 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మంచిరోజులు రావాలంటే ....

ఆత్మ విశ్వాసంలేని వ్యక్తి రాజకీయాలలో ప్రవేశించడం సర్వ సాధారణంగా జరగ దసుకోండి. ఇతరులకు లేని వాక్చాతుర్యం, కార్య దక్షత, నాయకత్వ లక్షణాలు, పరిపాలనా సామర్థ్యం మొదలైన ప్రజ్ఞా ప్రాభవాలు తన కున్నవన్న విశ్వాసం ప్రతి రాజకీయవేత్తకు ఎంతో కొంత వుంటుంది.

అయితే, ఈనాటి మన రాజకీయ నాయకులలో ఈ విశ్వాసం మితిమీరిన స్థాయికి వెళ్ళినట్టు తోస్తున్నది. లేకపోతే, ఎంతటి పదవికైనా "మేము" అంటే "మేము" అంటూ వారు ముందుకు తోసుకురావడం జరుగుతుందా ?

రెండవ ప్రపంచ యుద్ధ సందర్భంలో చాంబర్లేన్ స్థానంలో బ్రిటిష్ ప్రధాన మంత్రి పదవిని స్వీకరించవలసిందిగా తనకు పిలుపు వచ్చినప్పుడు, "ఇందుకు నాకంటే సమర్థుడు చర్చిల్" అని లార్డ్ హాలిఫాక్స్ సూచించాడు. ఈయన మరెవరో కాదు: "లార్డ్ ఇర్విన్" పేరుతో 1925–31 సంవత్సరాల మధ్య ఇండియాలో వైస్రాయిగా పనిచేసిన ప్రముఖుడు.

రాజకీయాలలో దక్షత లేక ఇర్విన్ ప్రధాని పదవిని తిరస్కరించలేదు. మంత్రిగా, పరిపాలకుడుగా అనుభవం లేక కూడా కాదు. అప్పటి పరిస్థితులలో చర్చిల్ తప్ప మరొకరు బ్రిటన్‌కు నాయకత్వం వహించలేరన్న నమ్మకంతోనే.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంనాటి బ్రిటన్‌కు, ఈనాటి ఆంధ్రప్రదేశ్‌కు సామ్యం ఎంతో తక్కువ కావచ్చు. బ్రిటిష్ ప్రధాని పదవికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి సామ్యం మరింత తక్కువ కావచ్చు. అయినా, ఈనాటి మన రాష్ట్ర పరిస్థితులు—వాటి స్థాయిలో—క్లిష్టమైనవే. తక్కిన రాష్ట్రాలలో వలె ఇక్కడ నిరుద్యోగ సమస్య వున్నది. విపరీతంగా పెరిగిపోయిన ధరల సమస్య వున్నది; విద్యుచ్ఛక్తి కొరత సమస్య వున్నది. విద్యా రంగంలో అలజడి సమస్య వున్నది; ప్రభుత్వ యంత్రాంగంలో లోపాల సమస్య వున్నది; ప్రజా జీవితంలో హీన స్థితికి దిగజారిపోయిన నీతి—నిజాయితీల సమస్య వున్నది. ఇంతే కాక, మనకు ప్రత్యేకంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య వేళ్ళు తన్నిన అవిశ్వాస సమస్య కూడా వున్నది. ఈ అవిశ్వాసం మూడేళ్ళలోపల రెండుసార్లు తీవ్ర సంక్షోభాలకు దారితీసింది. వీటి కారణంగా రాష్ట్రం కనీసం రెండు దశాబ్దాలపాటు వెనుకకుపోయి, వీళ్ళు కారుతున్నది.

ఇట్టి క్లిష్టపరిస్థితిలో ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి ఎవరైనా ఒకసారికి రెండుసార్లు ఆలోచించుకోవాలి, వెనుకముందులను చూచుకోవాలి, సందేహించాలి, తటపటాయించాలి. ఇందుకు మారుగా "నే" నంటే "నే" నని పెక్కుమంది ముందుకు దూకుతున్నారు.

పదవికి రావడం ముఖ్యంకాదు; దానిలో రాణించడం ముఖ్యం. పరిపాలన చేపట్టడం ముఖ్యం కాదు; దానిని సమర్థంగా నిర్వహించడం ముఖ్యం. పదవి ఎంత పెద్దదైతే, దానిలో పైఫ్యం అంత అధికంగా అప్రతిష్ఠను తెస్తుంది, అపహాస్యంపాలు చేస్తుంది. అయినా, ఈ విషయాలను గుర్తిస్తున్నవారు దాదాపు కానరావడంలేదు. "దాదాపు" అని మేము వ్రాయడానికి కారణం లేకపోలేదు. రెండుసార్లు భారత ప్రధాని పదవిని స్వీకరించవలసిందిగా తనకు సూచన వచ్చినప్పుడు శ్రీ కామరాజ్ అందుకు సమ్మతించలేదు. పోతే, ఇప్పుడు మన రాష్ట్రంలో శ్రీ సి.హెచ్. దేవానందరావు ముఖ్యమంత్రి పదవికి ఎవరో తన పేరును ప్రతిపాదించగా, "నేను చిన్నవాడిని; అంత పెద్ద బరువు మోయలేను" అని చెప్పడం జరిగింది.

ఇట్టి వారి సంఖ్య దేశం మొత్తం మీదనే పెరగాలి. లేకపోతే, మన దేశ సమస్యలు పరిష్కారం కావు; మనకు మంచిరోజులు రావు.

"లైసెన్సింగ్ విధానంలో వెనుకంజ వేయరాదు"

ప్రభుత్వానికి 11 మంది ఎం. పి. ల సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— లైసెన్సింగ్ విధానంలో ప్రభుత్వం వెనుకంజ వేయరాదని 11 మంది కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు నేడు సూచించారు.

వీరు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ, కేంద్రప్రభుత్వం విరివిగా ఇచ్చిన ఒక పత్రం గురించి ప్రస్తావించి పత్రంలో సూచించినట్లు జనాభాలో జాతీయ కార్పొరేషన్ల ఏర్పాటు హానికరమైనదని పేర్కొన్నారు.

థాయ్‌లెండ్‌లో ముగ్గురు నాయకుల ప్రవాసం

బ్యాంకాక్ అక్టోబర్ 15— మాజీ ప్రధాని కిట్టిచోరన్‌తో సహా ముగ్గురు థాయ్‌లెండ్ సైనిక నాయకులు నేడు దేశం విడిచి వెళ్ళారు.

వారం రోజుల నుంచి కొనసాగుతున్న విద్యార్థుల అల్లరితో రాజధాని నగరం అరాజక ప్రదేశంగా మారిన తరువాత ఈ నాయకులు ఈ తర్యగైకొన్నట్టు థాయ్‌లెండ్ రేడియో వెల్లడించింది

మూసీఆయకట్టుదార్లకు పంటలపై ఋణాలు

రాష్ట్రప్రభుత్వానికి కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 15— నల్గొండ జిల్లాలో వి నిరేశ్వర్. సూర్యాపేట వియోజక వర్గంలోని మూసీ ప్రాజెక్టుక్రింది ఆయకట్టుదారులకు పంటలపై ఋణాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ శాసనసభ్యురాలు శ్రీమతి ఎం. కమల నేడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గవర్నరు పదవీదారు శ్రీ వి. కె. రావుకు ప్రానిన లేఖలో ఆమె ఈ విజ్ఞప్తి చేశారు. గత మూడు సంవత్సరాలుగా తీవ్ర దుర్భిక్షంవల్ల, బాగుకు మూసీ ప్రాజెక్టుకు నీరు రాలేదని ఆమె తెలియజేశారు. ఈ వంద సంవత్సరం ప్రాజెక్టుకు నీరు పరిసరాలు నీరు వచ్చినవి. కాని, పరులను, వి తినాలను కొనుక్కునే స్థితిలో పేద వ్యవసాయ దారులు లేరని. అందువల్ల రైతులకు పంటలపై ఋణాలు ఇవ్వాలని ఆమె కోరారు.

రాజమండ్రిలో ఇద్దరి దారుణ హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, అక్టోబర్ 15— మంగళవారం వేకలో విన్న ఇద్దరి హత్యలకు గురైన అనూరి పాపిత్రి, మోగా శేషారావు అక్కడి కక్కడే మరణించారు.

ఆసుపత్రిలో పిల్లి బాగమణి విన్నపటికి పోయారు.

ఈ సంఘటనలో వేర్వేరు వ్యక్తులకు కారణం లని అనుమానించబడిన వ్యక్తులవల్ల గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంగ్రహ వార్తలు

దాకా, అక్టోబరు 14— బంగ్లాదేశ్‌కు శత్రుదేశాలవి విదేశాల అంతర్యంగిక ఏజెంట్లుగా పనిచేస్తున్నవారిని నిర్మూలించే క్రమంలో అకారా అవామీలీగ్, నేషనల్ అవామీపార్టీ (ముజరర్ వర్గం) బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఒక మిత్రకూటమిగా ఏర్పడినవి.

10 మంది సభ్యులలో ఒక ప్రధానమంత్రి ఎన్నికలు జరగాలి.

అరబ్ పెట్రోల్ ఉత్పత్తి దేశాల సమావేశం

కువైట్, అక్టోబర్ 15— పెట్రోల్ ఉత్పత్తిచేసే అరబ్ దేశాల ప్రతినిధుల సమావేశం మంగళవారంనాడు ఇక్కడ జరుగుతుంది.

ఈ సమావేశంలో పెట్రోల్ ధరల గురించి, ఎక్కువమేయా యుద్ధం గురించి చర్చిస్తారని కువైట్ ప్రభుత్వం ప్రకటించింది.

త్వరలో పెగోవ్ ఇండియా పర్యటన

మాస్కో, అక్టోబర్ 14— నవంబర్ చివరలో బ్రెజ్నెవ్ ఇండియా పర్యటనకు వచ్చిందించి వస్తారాలు చూడడానికి సోవియట్ ఉపవిదేశాంగ శాఖ మంత్రి పెగోవ్ త్వరలో ఇండియా వెళతారు.

నేపాల్ రాజ దంపతులు బెంగుళూరు రాక

బెంగుళూరు, అక్టోబరు 15— బెంగుళూరు నగరంలో పర్యటనకై నేపాల్ రాజు వీరేంద్ర, ఆయన పత్నిమణి ఐశ్వర్య రాజ్యలక్ష్మి నేటి పొద్దుమ్రం ఇక్కడికి రాగానే విమానాశ్రయం వద్ద హృదయ పూర్వకమైన స్వాగతం లభించింది.

మైసూరు గవర్నర్ శ్రీ మోహనలాల్ సుఖాడియా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ విమానాశ్రయంవద్ద రాజ దంపతులకు స్వాగతం చెప్పారు.

రాజ దంపతులతోబాటు పౌర విమాన యాన మంత్రి శ్రీ కరణ్‌సింగ్. ఆయన పత్నిమణి కూడా వచ్చారు.

పెన్షన్ సిబ్బంది ఆందోళన

భోపాల్, అక్టోబర్ 15— పెన్షన్ ఉద్యోగుల అఖిల భారత సమాఖ్య తమ రిటైర్మెంట్ వయస్సు పరిపక్వగా నవంబరు ఒకటవ తేదీనుంచి దేశవ్యాప్తంగా అందోళన జరపనున్నదని ప్రకటించింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర రెడ్డి ఈ విషయాన్ని ఇక్కడ తెలియజేశారు.

జిల్లా నగరాల వార్తలు

శ్రీ సరోత్తమరెడ్డి పశ్చిమ జర్మనీ నుంచి ఆగమనం

హైదరాబాద్, అక్టోబర్ 15— ఉస్మానియా యూనివర్సిటీ వృక్ష శాస్త్ర విభాగం అధిపతి శ్రీ సర్వనా. అధిక శాస్త్రంలో పొస్టుడాక్టరేట్ అయ్యంగారితో కలసి పైన భావ్యవర్ శ్రీ సరోత్తమరెడ్డి నేడు ఎగ్జామ్ జర్మనీ నుంచి తిరిగి వచ్చారు.

ఉరో యూనివర్సిటీ మహాసభలో పాల్గొని ఆనంతరం వారు తిరిగివచ్చారు.

హైదరాబాద్‌లో ఈ నెల 20 న సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగుల జనరల్ సదస్సు

హైదరాబాద్, అక్టోబర్ 15— అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల ప్రధాన బోర్డు కాన్ఫరెన్స్ ఈ నెల 21 వ తేదీన ఇక్కడ జరుగుతుంది. అరోజున ప్రహ్మాండమైన ప్రదర్శన జరుగుతుంది.

సదస్సు ప్రసంగాలలో ప్రముఖ ఎం. పి. లు సమాఖ్య నాయకులు, కేంద్రోద్యోగుల సంఘాల నాయకులు పాల్గొంటారు. 800 మంది ప్రతినిధులు హాజరుకాగలరని అంచనా.

16 న ఢిల్లీకి ఆంధ్రసేన ప్రతినిధుల పయనం

హైదరాబాద్, అక్టోబర్ 15— కేంద్ర నాయకులను కలుసుకొనడానికి ఆంధ్రసేన తరపున జరుగనున్న పత్యేకరకం ఒక ప్రతినిధి బృందం నేడు వ్యవస్థాపకుడు శ్రీ మాదాల బాలకిరణ్ నాయకత్వాన ఈ నెల 16 న ఢిల్లీకి బయలుదేరుతున్నది.

ఆంధ్రప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రోద్యమం కొనసాగిన కాలంలో ఆంధ్రసేన ఉద్భవించి ఉద్యమానికి చెయూత నిచ్చింది. ఈ సేన ప్రతినిధివర సభ్యులు ఢిల్లీలో కేంద్ర నాయకులను కలుసుకొని పత్యేక్ష పరకం పట్ల తమ సభ్యుల అభిప్రాయాలను వివరిస్తారు.

ఆంధ్రసేన ఇదివరకే ఈ కొత్త పథకాన్ని తిరస్కరించింది రాష్ట్రపతి పరిపాలన అన్న తన కోర్కెను పునరుద్ఘాటించింది.

ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 15— దీపావళి పండుగ దృష్ట్యా అక్టోబరు నెల జీతాలను 23 వ తేదీన చెల్లించేటట్టు ఉత్తర్వులు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ కె. జనార్దనరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 18 న సింగరేణి డ్రగ్స్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, అక్టోబరు 15— సింగరేణి డ్రగ్స్ ఫ్యాక్టరీ కార్మికులు తమ కోర్కెల సాధనకు మరలమెట్టుగా ఈ నెల 18 వ ఒకరోజు సమ్మె చేయగలరని ఫ్యాక్టరీ కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. మహదేవరెడ్డి ప్రకటించాడు.

సంప్రతింపులకు ఏ పక్షమైన ప్రయత్నం జరగలేదని తెలిసినప్పుడు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలియజేశారు.

"ఆంధ్రుల ఆందోళన నిష్ప్రయోజనమవుతుంది"

షట్పూత్ర పథకంపై శ్రీ ఎమ్. టి. రాజు సందేహం

హైదరాబాద్, అక్టోబర్ 15— షట్పూత్ర పథకం పూర్తి వివరాలు ఎల్లదైనప్పుడు ఆంధ్రులు ఇంతకాలం లాగిలిచిన ఆందోళన నిష్ప్రయోజనమవుతుందన్న సందేహం తనకు వున్నట్టు శ్రీ ఎం. టి. రాజు చెప్పారు.

పథకంలోని కొన్ని అంశాలపై వివరణలు కోరే నిమిత్తం ఆంధ్రకాంగ్రెస్ కార్యకారణ సమితి ఎన్నికలు జరిపిన ఉపసంఘం శ్రీ ఎం. టి. రాజు పైదొలగిన విషయం తెలిసిందే.

పథకం ఆంధ్ర ప్రజలకు పంపిణీ పరచకుండా ఆమోదించడం దార్శనికతగా వుంటుందని తాను చెప్పినట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జమ్మూ

జమ్మూ, అక్టోబరు 15— దూమి మీద రోపు పాకిస్తాన పరిసీమలను ఆనుకుని వుండడంద్వారా బోనియట్ కాశ్మీర్ ప్రత్యేక మార్పర్ ఫ్యూర్ మెజర్స్ తయారుచేసినట్టు ప్రముఖ బోనియట్ కాశ్మీర్ ప్రతి ఇతనే ప్రాంత పెరిక్ జెప్పారని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

విజయవాడలో విద్యార్థుల గైర్‌హాజర్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 15— పత్రికా సూత్ర పథకానికి విరసంగా ఇక్కడ కె. వి. ఎస్. కళాశాల, మెరిస్టెల్లా మహిళా కళాశాల, కాతదారావు కళాశాల, ఐ.టి.ఐ. విద్యార్థులు తరగతులకు హాజరు కాని కారణంగా కళాశాలను నేడు మూసివేశారు.

ఎస్. ఆర్. ఆర్. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల, లయోలా కళాశాల విద్యార్థులు మాత్రం తరగతులకు హాజరయ్యారు.

పట్టణంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు నేడు తరగతులకు హాజరయ్యారు.

కళాశాలవద్ద పోలీసులు గట్టిగా ఇంటూ బందోబస్తును ఏర్పాటుచేశారు. ఇంతవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

గుడివాడ

గుడివాడ, అక్టోబర్ 15— స్థానిక ఎ. ఎన్. ఆర్. కాలేజి విద్యార్థులు నేడు సభ్యుత్ర పథకంపట్ల విరసంగా తమ తరగతులను బహిష్కరించారు.

విశాఖపట్టణంలో కాలేజి విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, అక్టోబరు 15— సభ్యుత్ర పథకానికి వ్యతిరేకంగా విద్యార్థి నాయకులు చేసిన పిలుపుని పురస్కరించుకొని ఎ.వి.ఎన్. కాలేజీ, డాక్టర్ ఎ.ఎస్. శర్మ కాలేజి, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. విద్యార్థులు తరగతులను నేడు బహిష్కరించారు.

ఆంధ్ర యూనివర్సిటీ సైన్సు, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు కూడా తరగతులను బహిష్కరించారు.

తమ కాలేజి విద్యార్థులు హాజరు వారని పెయింటి జోసెఫ్ కాలేజి ప్రిన్సిపాల్ తెలియజేశారు.

నేటి మధ్యాహ్నం వరకు పట్టణంలో దాదాపు ప్రశాంతంగా వుంది.

సినాయ్ రంగంలో ఈజిప్టు సేనల పురోగతి

సిరియాలో ఇజ్రాయెల్ బలాల పైచేయి

వాషింగ్టన్, అక్టోబర్ 14— మొత్తం సూయెజ్ కెనాల్ రంగం పొడవునా నేడు భయంకర పోరాటం ప్రారంభమయింది. సినాయ్ రంగంలో తమ సేనలు పురోగమిస్తున్నట్టు ఈజిప్టు ప్రకటించింది.

సిరియారంగంలో తమ సేనలు డమాస్కస్‌కు 25 కిలోమీటర్ల సమీపానికి చేరినట్టు ఇజ్రాయెల్ సైనికాధికారులు చెప్పారు.

కొద్ది రోజుల విరామం తరువాత సినాయ్ రంగంలో నేడు సంక్షుభితమరణం ప్రారంభమయింది.

నేటి ఉదయం సూయెజ్ కెనాల్ పొడవునా ఈజిప్టు సేనలు దాడులు ప్రారంభించినవని, అయితే అన్ని రంగాలలోనూ తమ దళాలు ఈజిప్టు సైన్యాన్ని ప్రతిఘటిస్తున్నవని ఇజ్రాయెల్ సైనిక కార్యాలయం వారు ప్రకటించారు.

సినాయ్ పోరాటంలో 200 ఈజిప్టు ట్యాంకులు ధ్వంసమైనవని ఇజ్రాయెల్ ప్రకటనమట్టి తెలుస్తున్నది.

సిరియాలో ఇజ్రాయెల్ దళాలు దుర్గమ పర్వతశ్రేణులను దాటి డమాస్కస్‌వైపు పురోగమిస్తున్నవని ప్రకటించారు.

తమ సైనికులు డమాస్కస్‌కు 25 కిలోమీటర్ల దూరంలోకి చేరుకున్నట్టు ఎయిర్ కొందరు విలేకరులతో చెప్పారు.

దూమి మీద విమానాలు మీద కొత్త పోరాటాలు ప్రారంభమైనట్టు సిరియా ప్రకటించింది.

ఇజ్రాయెల్ దళాలు మంచి తమ రాజధానికి ప్రమాదం సమీపం ప్రకటించలేదు

డమాస్కస్‌లో నేడు వెలువడిన ప్రకటన ప్రకారం ఇజ్రాయెల్ విమానాలను కూల్చివేసినట్టు ప్రకటించింది.

మధ్యధరా సముద్రంలో ఉత్తరదిశగా ఉత్తర దిశగా జరిగిన నౌకా యుద్ధంలో రెండు ఇజ్రాయెల్ గన్ బోట్లను మంచి వేసినట్టు సిరియా ప్రకటించింది

414 మంది అరబ్ సైనికుల నిర్బంధం

కొద్దిమంది రోజుల యుద్ధంలో తమ పేలు 414 మంది అరబ్ సైనికులను నిర్బంధించినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. వీరిలో 53 మంది అధికారులే కూడా తెలియజేశారు.

డెమాటా రేడియో ఇజ్రాయెల్ వేసిన అస్త్రాన్ని తిప్పికొట్టినవని

సిరియాలో ఇజ్రాయెల్ దాడిని ఎరో రింగుచేశారని రేడియో దిన ఎత్తిక అల్ బహార్ ప్రకటించి ది.

ఇజ్రాయెల్ దళాలు ఎలిహూ అన్ని వత్తిడులను అధిగమించగలవని దాటి యత్నిస్తున్నాయని, దమాస్కస్‌పేర్కొ. అన్ని వత్తిడి మధ్య పరిహారాలని విస్తృతం చేసినట్టు ప్రయత్నిస్తున్నారని ఈ పత్రిక వెల్లడించింది. దీని పిల్ల తోడ్పాటు వైమానిక, సిరియన్ వైమానిక, మధ్య అనుబంధం తెలుపుతుందని. అయితే ఇజ్రాయెల్ సేనలు తమ శక్తిని విజయం పొందే అవకాశం లేదని ఈ పత్రిక పేర్కొన్నది

24 ఇజ్రాయెల్ విమానాల కూల్చివేత

సిరియా ఎడారిలో పోరాటంలో నేడు తమ వైపు 24 ఇజ్రాయెల్ విమానాలు ఎదురొట్టి పట్టు తాకిన్నట్టు ప్రకటనలో వెల్లడించారు.

దూమి మీద విమానాలు పోరాటం కొనసాగిస్తున్నవని ప్రకటనలో వివరించారు.

"త్వరలో గోలన్ హైట్స్ విమోచనం"

ఇజ్రాయెల్ ఆక్రమణనుంచి గోలన్ పర్వతశ్రేణిని విముక్తిగావించే రోజు ఎంతో దూరంలో లేదని సిరియా విదేశాంగ శాఖ మంత్రి అన్నారు.

తన్ని రణగాలలో మన యుద్ధ పరిస్థితి తమకు అనుకూలంగా వున్నదని ఆయన అన్నారు

అగ్రరాజ్యాల జోక్యం

వాషింగ్టన్ యుద్ధంలో పాల్గొంటున్న దేశాలలో ఏ ఒక్కటైనా ప్రమాదం ఎర్పడినప్పుడు అస్త్రక వారణ మాత్ర వాడబడవచ్చునని. అగ్రరాజ్యాలు జోక్యత చేసుకునే అవకాశం ఎర్పడవచ్చునని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఎత్తిచూపారు వాషింగ్టన్‌లో.

సోవియట్ యూనియన్ అరబ్ దేశాలకు ఆయుధసామగ్రిని మిత్ర దేశమని ప్రొపాగండా పేర్కొన్నది.

మరాడు కొత్త సూపర్ డీలక్స్ బస్ సర్వీసులు

అక్టోబరు 20 నుంచి రోడ్డు రవాణా సంస్థచే నిర్వహణ

హైదరాబాదు, అక్టోబర్ 15— ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అక్టోబరు 20 నుంచి కొత్తగా మూడు సూపర్ డీలక్స్ సర్వీసులను ప్రవేశపెడుతున్నది.

వీటిని హైదరాబాదు — విజయవాడ; హైదరాబాదు–విశాఖపట్టణం; హైదరాబాదు–తిరుపతి మధ్య నడుపుతారు.

హైదరాబాద్–విజయవాడ సూపర్ డీలక్స్ బస్సు రాత్రి 10 గంటలకు హైదరాబాదులో బయలుదేరి ఉదయం 4.30 గంటలకు విజయవాడ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో విజయవాడలో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు సాయంత్రం 6.35 గంటలకు చేరుతుంది.

హైదరాబాదు–విశాఖపట్టణం సూపర్ డీలక్స్ బస్సు హైదరాబాదులో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి, విశాఖపట్టణం మధ్యాహ్నం 12 గంటలకు చేరుతుంటుంది. తిరుగు ప్రయాణంలో 3.15 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15 గంటలకు రాజధానికి చేరుకుంటుంది.

ఇక హైదరాబాద్–తిరుపతి సూపర్ డీలక్స్ బస్సు రాజధానినుంచి సాయంత్రం 7 గంటలకు బయలుదేరి తిరుపతికి ఉదయం 6.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సాయంత్రం 3.30 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు రాత్రి 12.45 గంటలకు చేరుతుంది.

హైదరాబాదునుంచి శ్రీశైలానికుకూడా రాత్రి సర్వీసు బస్సుమీద్దు రవాణా సంస్థ ఏర్పాటుచేస్తున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాల పురోగతి

దక్షిణ మండలం బోర్డు సమీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. శ్రీనివాసరావు అధ్యక్షతన దక్షిణ మండల విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశం ఇక్కడి జరిగింది.

విద్యుత్ విద్యుత్ ఉత్పత్తి పథకాల పురోగతి నిర్మాణంలో వున్న పథకాల్లో త్రాన్సిమిషన్ లైన్స్, కొత్త పథకాల గురించి సమీక్షించారు.

ఆంధ్రరాష్ట్ర ట్రాన్సిమిషన్ లైన్స్ సమస్యలు, నిర్మాణ, తరువాత పనులు పరిశీలన మొదలైన పనులు పరిశీలించి పూర్తి కావడానికి, సమస్యలు పరిష్కారం కావడానికి అందుకు సంబంధించిన రాష్ట్రాలు సమన్వయంతో నిర్వహించాలని నిర్ణయించారు.

ఎ. ఐ. సి. సి. సభ్యురాలుగా శ్రీమతి సమారమంగళం

మద్రాసు, అక్టోబరు 15— శ్రీమతి కళ్యాణి కుమారమంగళం నిన్న ఇక్కడ జరిగిన తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఎ.ఐ.సి.సి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈమె కీర్తిశేషుడైన మాజీ కేంద్రమంత్రి శ్రీ కుమార మంగళం పతిమణి

బ్యాంకాక్‌లో దౌర్జన్యకాండ: సాయుధబలాల కాల్పులు

బ్యాంకాక్, అక్టోబరు 15— సైనిక దళాలు, ప్రదర్శకులకు మధ్య నేడు బ్యాంకాక్ నగరంలో హింసాయుత పరిణామాలు జరిగినాయి. సైనికులు ట్యాంకులు కూడా ఉపయోగించారు.

పౌర ప్రభుత్వ స్థానానికి ప్రధాన మంత్రి సర్వతమ్‌సక్ సంసిద్ధతను వ్యక్తంచేశారు.

విన్న నగర వీధులలో రక్తపాతం జరుగగా ఫీల్డ్ మార్షల్ కిట్టికచోరన్ అధికారాన్ని వదలిపెట్టారు. అనంతరం రాజు కొత్త ప్రధానిని నియమించాడు. ప్రస్తుత పరిస్థితి డాక్టర్ థమరక్‌కు ఎరీక.

ఈ దేశంలో సైనికదళాల పర్యవసాన్యాధినేతి కీలకమైన అధికారం. మార్షల్ కిట్టికచోరన్ పేరుతో ప్రభుత్వ రేడియో మంచి ఏకీ ప్రజల మద్దేశించి సందేశాలు పెలువడినాయి.

హింసాప్రవృత్తిని అణచివేయడంలో సైనిక దళాలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించగలవని రేడియో తెలియజేసింది.

కొత్త రాజ్యాంగంకోసం వారంరోజుల నుంచి ఆందోళన జరుగుతున్నది. అయితే విన్న పరిస్థితి రక్తపాతానికి దారి తీసింది.

నేటి పర్యవసానంలో కొంతమంది విద్యార్థులు ఆటోమాటిక్ ఆయుధాలతో పోలీసులపై ఎదురు కాల్పులు జరిపారు.

శాంతియుతంగా వుండవలసిందని రాజు దుమిబోల్ అదుల్యాదేజ్ ప్రజలకు చేసిన విజ్ఞప్తులవల్ల ఫలితం లేకపోయింది.

ఇప్పటికే ఆయుధాలు, కత్తులతో నిండిపోగా నేడు జరిగిన పోరులతో ఆయుధాలలో పోటులేక పోయింది.

అటవీ సంపద పెంపుకు దీర్ఘకాలిక చర్యలు

కేంద్రమంత్రి శ్రీ షేర్‌సింగ్‌వి వరణ

అనకపల్లి, అక్టోబరు 15— అటవీ సంపద పెంపుదలకు రాష్ట్ర జాతీయస్థాయిలో దీర్ఘకాలిక లక్ష్యం పెంచాలని కేంద్ర వ్యవసాయాశాఖ సహాయమంత్రి బ్రోపెసర్ షేర్‌సింగ్ కోరారు.

తమిళనాడు అటవీశాఖ ఇక్కడి అటవీ పరిశోధన అకాడెమీ ఏర్పాటుచేసిన అటవీపరిశోధన గొప్పకి అధ్యక్షత వహిస్తూ శ్రీ షేర్‌సింగ్ ఈ విషయం చెప్పారు.

జనాభా పెరుగుదల, జీవనస్థాయి పెరుగుదల వల్ల దేశంలో కలపవినియోగం ఎక్కువైందని ఆయన చెప్పారు.

ప్రస్తుత దశాబ్దం చివర నాటికి పరిశ్రమలకు పనిచేయగలిగే కలప వినియోగం ప్రస్తుతంవున్న 33 కోటి ఘనపుటడుగుల నుంచి 70 కోటి ఘనపుటడుగులకు పైగా పెరుగుతుందని ప్రణాళికా వేత్తలు అంచనా వేసినట్టు మంత్రి చెప్పారు. ఈ పరిస్థితి దృష్ట్యా దీర్ఘకాలిక లక్ష్యంతో పనిచేయాలని శ్రీ షేర్‌సింగ్ చెప్పారు.

విమానం కూలి పైలట్ మృతి

ఖమ్మం జిల్లాలో దుర్ఘటన

హైదరాబాదు అక్టోబరు 15— దుండిగల్ వైమానిక అకాడెమికి చెందిన విమానం గత సోమవారం అర్ధరాత్రి వి మధుపల్లికి రెండుమైళ్ళ దూరంలో ఒక కొండపై కూలిపోగా విమానం పైలట్ లెఫ్టినెంట్ దేవేందర్ అక్కడికక్కడే మరణించాడని పోలీస్ వర్తమానం ద్వారా తెలిసింది.

విమానం దగ్ధమైపోయినట్టు వర్తమానం తెలిసింది.

రాశిఫలం

16–10–73, మంగళవారం

శ్రీ ప్రమాదీచ అశ్వయుజ అమావాస్యకు ఎలా అద్దుతగలదుమేలా రోహిణి నక్షత్రం. ఈ రోజు తులా: మధ్యాహ్నం దాకా పుట్టినవారు తేజోవంతులు. జన ఏ కార్యాలా పైన పెట్టకో అంతా వుండిపోతారు. మంచిపేరు తెచ్చుకుంటారు. ఇబ్బంది ప్రయత్నాలలో అనుకూలత కలుగుతుంది.

వృశ్చికం: ఈ రోజు ప్రోత్సాహకరంగా వుంటుంది. మనస్సుకు ఆహ్లాదకర ఇచ్చే మిత్రులు మీ దగ్గరకు వస్తారు. అయితే, ఈ రోజు ఇబ్బంది కలవడుతుంది.

ధనుస్సు: ఈ రోజు అనాలోచితంగా ఖర్చుపెడతారు. పనులందరూ లేని తగాదాలలో పాల్గొనవలసి వస్తుంది. అయితే, మీకు అండగా మాట్లాడేవారు కొందరు దొరుకుతారు. వృత్తిలో ప్రోత్సాహం.

మకరం: ఈ రోజు పంతొమ్మిదంగా వుంటుంది. ఖర్చుకార్యాల ఆలోచనలు ఈ రోజు పరియుయిన స్థితియాలకి వస్తాయి. ఉద్యోగంలో ప్రాబల్యం చక్కగుతుంది. బంధువుల ఇళ్ళకు వెడతారు.

కుంభం: ఈ రోజు చికాకుపడిన రోజు. పంపాదించిన కొన్ని పొరపాట్లకు అనుభవించవలసి వస్తుంది. అనాయాసరులు అనవసరంగా కొక్కిరించి చికాకుపరుస్తారు. వృత్తిలో శ్రమ ఎక్కువ.

మీనం: ఉత్సాహంతో వుంటారు. అనేక కార్యక్రమాల పాటు గురించి ఆనంద స్వప్నాలు చూస్తారు. ఈ రోజు ఇబ్బంది మీకు అవసరమైనంత మీ దగ్గరే వుండదు. వ్యవహారపు చిక్కులు.

—"మిహిర

జిల్లా పరిషత్ - శ్రీకాకుళం

నోటిఫికేషన్

దిగువ తెలియపర్చబడిన ఉద్యోగములకు జిల్లా పరిషత్, శ్రీకాకుళం వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ జాయింట్ డిక్లరేషన్‌లో దిగువ పేర్కొన్న ఉద్యోగములలో నియామకమునకు దరఖాస్తులు 31.10.73 తేదీ వరకు కోరబడుచున్నవి. అర్హతగల అభ్యర్థులు సిఫారసుచేయబడినపుడు జిల్లాపరిషత్ ఆఫీసులోనిగాని డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీ ముందు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చుపై హాజరు అయేందుకు సిద్ధపడాలి. సెలెక్టుకాబడిన అభ్యర్థులు సక్రమైన అవకరపైనవో అక్కడ నిర్ణీత శిక్షణకు వెళ్ళాలి. దరఖాస్తులు పాదా కాగితముపై (రాయాలి. దరఖాస్తులో దిగువ వివరములు యివ్వాలి.

(1) దరఖాస్తుదారుని యొక్క పూర్తి పేరు (పెద్దక్షరాలలో)
(2) తండ్రి పేరు
(3) ప్రస్తుత చిరునామా
(4) శాశ్వత చిరునామా
(5) తేదీ మరియు పుట్టిన ప్రదేశము
(6) విద్యార్హతలు:
అ) జనరల్
బి) ప్రొఫెషనల్
సి) టెక్నికల్
(7) కులము (అభ్యర్థులు షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు లేక వెనుకబడిన తరగతులకు చెందిన వారైతే వివరములు
(8) గత అయిదు సంవత్సరాలలో ఒక సంవత్సరం కంటే ఎక్కువ అభ్యర్థి నివసించిన చిరునామా
(9) లోగడ ఎదైనా ఉద్యోగము చేసియున్న దాని వివరములు
(10) దరఖాస్తుదారుని సంతకం.

దరఖాస్తులు, సెక్రటరీ, జిల్లా పరిషత్, శ్రీకాకుళం, వారిచేత సంపాలి. దరఖాస్తులు కలిగివున్న కవరుపై "Application For Selection As....." అని వ్రాయాలి. సర్టిఫికేట్లు మరియు క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు అటెస్టు చేయబడినవి దరఖాస్తులతో జతపరచవలయును.

అర్హతలు వయోపరిమితి మరియు విధివిధానాలు మరియు ఇతరత్రా సంబంధించిన వివరములు ప్రతి ఉద్యోగమునకు ఎదురుగా ఇయ్యబడినవి.

ప్రతి దరఖాస్తుదారు రు. 5/-లు (అయిదు రూపాయలు మాత్రము) శ్రీకాకుళం జిల్లాలోని గవర్నమెంటు ట్రెజరీ చలానా లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో "జిల్లా పరిషత్ సెలక్షన్ కమిటీ" "శ్రీకాకుళం" పేర ఇవ్వ అయ్యేటట్లు చెల్లించాలి. అందు మీదట పొందిన చలాను దరఖాస్తులో పొందు పరచవలయును. పైన చెప్పిన మనీ ఆర్డరుద్వారా గాని లేక పోస్టేజి స్టాంపుల రూపేణాగాని లేదా బ్యాంకు డ్రాఫ్టుల ద్వారాగాని లేక ఇంకా రూపములో గాని అంగీకరించబడవు. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు సంబంధించిన అభ్యర్థులు ఏమీ చెల్లించవలసరములేదు. వెనుకబడిన తరగతి, షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు సంబంధించిన అభ్యర్థులకు పరిస్థి వయోపరిమితిలో అయిదు సంవత్సరములు మరియు అంగవికలురైన వ్యక్తులకు పది సంవత్సరములు సడలించబడును.

షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు సంబంధించిన అభ్యర్థులు తాము ఆయా కులము, తెగలకు సంబంధించిన వారైనట్లుగా ఇండియా పెండెంట్ జ్యూడిషియల్ అధికారిలో తహసీల్దార్/డిప్యూటీ తహశీల్దారు మరి పొందిన సర్టిఫికేటు దరఖాస్తులతో జతపరచవలయును. వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు తాము ఆ తరగతులకు చెందినవారైనట్లుగా దిగువ తెలియపర్చబడిన విధంగా, గెజిటెడ్ ఆఫీసర్, ఎం.ఎల్.ఎ. యం.ఎల్.సి. లేక ఎం.పి.ల మరి పొందిన సర్టిఫికేటు దరఖాస్తులకు జతపరచి పంపవలెను.

This is to certify that Sri/Smt/Kum .....Son/Wife/Daughter/ of Sri ... ... residing at ... ... belongs to ... ... Serial No ... ... in Group ... ... which is included in the list of other Backward Classes (Group) Specified in G. O. Ms. No. 1793 (Edn) Dt. 23-9-1970. as amended from time to time and in the Commissions "Instructions" etc. to candidates.

Place :
Date :

Signature
Designation of officer
Office Seal of issuing authority :

పైన పేర్కొన్నవి జతపరచకున్నను, పూర్తి రూపములో దరఖాస్తు దాఖలు చేయకున్నను మరియు గడువు తేది తర్వాత చేరిన దరఖాస్తులు తిరస్కరించబడును. ఒక ఉద్యోగమునకంటే ఇంకా ఎక్కువ ఉద్యోగములకు దరఖాస్తుచేయు అభ్యర్థులు ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తులు విడి విడి కవర్లలో పంపాలి. దరఖాస్తు చేసిన ప్రతి ఉద్యోగమునకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

సర్టిఫికెట్లు లేదా లోకల్ బాడీ సర్వీసులో వున్న వ్యక్తులు లేదా పనిచేయుచున్న ఆఫీసు యొక్క అధికారిద్వారా వారి దరఖాస్తులు దాఖలు చేయవలయును. జిల్లా పరిషత్ మరియు సర్వాయతీ సమితుల కంట్రోలు క్రింద పెంపకపు అసిస్టెంట్ మెంట్స్ (బాన్ పానెల్) కలిగి వున్న వారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

అడ్‌హాక్ కమిటీచే సెలక్టు కాబడి మరియు వి. ఇ. డి. పెకంబరీ గ్రేడ్‌గా నియమించబడిన అభ్యర్థులు లేదా "To provide jobs to help million persons" అనే స్కీము క్రింద నెలవారీ స్టయిపండ్ పొందినవారు సెలక్షన్ మరియు రెగ్యులరు అయినందు సెలక్టు కొరకు దరఖాస్తు చేయాలి.

(సం) జి. వి. రాయపరాజు.
సెక్రటరీ.
జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

వ. నెం.	ఉద్యోగం పేరు	మంజూరు బాకీల సంఖ్య	జీతపు స్కేలు	1-7-1973 నాటికి వయోపరిమితి	విద్య మరియు ఇతర అర్హతలు
1	2	3	4	5	6
1.	టైపిస్టులు	8	రు. 90-3-150-7-192	18 నుంచి 30 సంవత్సరాలు	1) యస్. యస్. యల్. సి. లేక దానికి సమానమైన దానిలో పాస్ 2) టైపు రైటింగ్ హయ్యర్ గ్రేడ్‌లో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలో పాస్ NB: టెక్నికల్ పరీక్ష (ఇంగ్లీషు) టైపురైటింగ్ లోయర్ గ్రేడ్ కలిగి వున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును. ii) హయ్యర్ గ్రేడ్ (ఇంగ్లీషు) టైపురైటింగ్ పాస్ అయిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
2.	క్లరికల్ అసిస్టెంట్స్	25	70-3-100-5-130	18 నుంచి 30 సంవత్సరాలు	ఇంగ్లీషులో III ఫారం లేక VIII స్టాండర్డు పాస్ అయివుండాలి
3.	డివు డ్రైవర్లు	4	రు 80-4-100-6-160	—డిటో—	మోటారు వాహనమును నడుపుటకు కాంపిటెంట్ అథారిటీచే యివ్వబడిన అనుమతిలో వున్న లైసెన్సు కల్గివుండాలి. మరియు మోటారు వాహనము నడుపుటలో 2 సంవత్సరములకు తక్కువ కాకుండా అనుభవము కల్గివుండాలి.
4.	బి ఇడి. అసిస్టెంట్స్				
	అ) లెక్కలు	53	150-10-300	18 నుంచి 55 సంవత్సరములు	లెక్కలలో బి యస్‌సి. (యం.యం.సి.) బి.ఇడి. లేక బి.ఎ. మరియు బి.ఇడి., లేక బి.ఎస్‌సి. (యం.పి.సి.) బి. ఇడి., పాసై వుండాలి.
	బి) సైన్సు	32	150-10-300	—డిటో—	బి.ఎస్‌సి., (సి. బి. జడ్) బి. ఇడి., లేక బి.ఎస్‌సి. (యం. పి. సి.) బి. ఇడి. పాసై అయివుండాలి.
5.	గ్రేడ్ I తెలుగు పండితులు	20	—డిటో—	—డిటో—	డిగ్రీ కోర్సులో సెకండరీ స్టడీ సబ్జెక్టుగా సంబంధించిన లాంగ్వేజీతో గుర్తింపబడిన ఏదైనా యితర యూనివర్సిటీ యొక్క రాష్ట్రంలో యూనివర్సిటీ డిగ్రీ మరియు కాలేజీ గ్రేడ్ యొక్క ట్రెయిన్డ్ టీచర్స్ సర్టిఫికేటు
6.	గ్రేడ్ I సంస్కృత పండితులు	6	రు. 150-10-300	18 నుంచి 55 సంవత్సరములు	1) ఆంధ్ర యూనివర్సిటీ యొక్క విద్యా సమీక్ష లేక తదుపరి కేంద్రము విద్యా పీఠము యొక్క శిక్షణ లేక సమానమైనది అయిన పండిట్స్ ట్రెయినింగ్ లేక బి ఇడి. ట్రెయినింగ్ లేక పెకంబరీ గ్రేడ్ ట్రెయినింగ్ లేక హయ్యర్ గ్రేడ్ 2) ఉస్మానియా యూనివర్సిటీ యొక్క బి. ఓ. యల్.
7.	గ్రేడ్ II సంస్కృత పండితులు	2	రు. 130-8-210-10-230	—డిటో—	—డిటో— —డిటో— —డిటో— పండిట్స్ ట్రెయినింగ్‌తో లేక లేకుండానూ
8.	గ్రేడ్ I ఒరియా పండితులు	2	రు. 150-10-300	—డిటో—	పండిట్స్ ట్రెయినింగ్ లేక పెకంబరీ గ్రేడ్ ట్రెయినింగ్ క్వాలిఫికేషన్‌తో ఆంధ్ర యూనివర్సిటీ యొక్క ఒరియా భాషాప్రవీణ లేక భాషాప్రవీణ
9.	గ్రేడ్ II ఒరియా పండితులు	16	రు. 130-8-210-10-230	—డిటో—	—డిటో— —డిటో— —డిటో— పండిట్స్ ట్రెయినింగ్‌తో లేక పండిట్స్ ట్రెయినింగ్ లేకుండానూ
10.	గ్రేడ్ I హిందీ పండితులు	35	—డిటో—	—డిటో—	అకడమిక్: 1) విశారద హిందీ ప్రచార సభ, మద్రాసుయొక్క రాష్ట్రభాషావిశారదడిప్లొమా 2) హైదరాబాద్ హిందీ ప్రచార్ సభయొక్క "హిందీ భూషణ్" డిప్లొమా. 3) హిందీ విద్యాపీఠ్ విదియార్థి యొక్క "సాహిత్య భూషణ్ డిప్లొమా 4) శ్రీ కాశీ విద్యాపీఠ్ బెనారస్‌యొక్క "హిందీ కోవిద్" ప్రొఫెషనల్ ట్రెయినింగ్: 1) కమిషనర్ వారి గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారిచే కార్యీ చేయబడిన హిందీలో "సి" డిటి (ట్రెయినింగ్ సర్టిఫికేట్ 2) పెకంబరీ గ్రేడ్ ట్రెయినింగ్ లేక ఆంధ్రప్రదేశ్ ఎకుమ్మంతి పరియోర్ లేక లాంగ్వేజ్ టీచర్ ట్రెయిన్డ్ లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ట్రెయిన్డ్ టి. టి. సి హోల్డర్సు 3) విశారద హిందీ ప్రచార్ సభ, మద్రాసుయొక్క ప్రచారక్ డిప్లొమా. (62.63 63.64 & 64.65) కాలములో అభ్యర్థులు ఇచ్చిన పరీక్షలో 4) హైదరాబాద్ హిందీ ప్రచార్ సభ హైదరాబాద్‌యొక్క "హిందీ శిక్షక్" డిప్లొమా (1961-62 వరకు అభ్యర్థి ఇవ్వబడినది. 5) హిందీ ప్రచార్ సభ, వార్ధాయొక్క "ప్రచారక్" డిప్లొమా 6) బి. ఇడి
11.	పెకంబరీ గ్రేడ్ (తెలుగు)	644	రు. 96-6-144-8-200	18 నుంచి 55 సంవత్సరములు	పెకంబరీ గ్రేడ్ ట్రెయినింగ్ (తెలుగు)లో పాస్.
12.	పెకంబరీ గ్రేడ్ (ఒరియా)	9	—డిటో—	—డిటో—	పెకంబరీ గ్రేడ్ ట్రెయినింగ్ (ఒరియా)లో పాస్.
13.	హయ్యర్ గ్రేడ్ (తెలుగు)	211	రు. 75-3-96-5-136	—డిటో—	హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగ్ (తెలుగు)లో పాస్.
14.	హయ్యర్ గ్రేడ్ (ఒరియా)	38	—డిటో—	—డిటో—	హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగ్ (ఒరియా) లో పాస్.
15.	వి. ఇ. టి. యస్. (పురుషులు)	55	అ) హయ్యర్ రు. 130-8-210-10-260	—డిటో—	1) విశారద్ ఎడ్యుకేషన్ ట్రెయినింగ్ హయ్యర్ గ్రేడ్ పాస్ లేక విశారద్ ఎడ్యుకేషన్‌లో గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు క్రింద పాస్
16.	వి. ఇ. టి. యస్. (స్త్రీలు)	7	—డిటో—	—డిటో—	—డిటో— —డిటో— —డిటో—
17.	మ్యూజిక్ మిస్ట్రెస్	7	రు. 96-6-144-8-200	—డిటో—	మ్యూజిక్‌లో కర్నాటక్ మ్యూజిక్‌లో గవర్నమెంటు టెక్నికల్ పరీక్ష హయ్యర్ గ్రేడ్ కలిగివున్నవారు లేదా పైన హయ్యర్ గ్రేడ్ యొక్క మ్యూజిక్‌లో గవర్నమెంటు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేటు లేక లోయర్ గ్రేడ్ యొక్క మ్యూజిక్‌లో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేటు మరియు యస్.యస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షలో అర్హత లేక యస్. యస్. యల్ సి పూర్తి.
18.	డ్రాయింగ్ మాస్టర్లు	73	రు. 96-6-144-8-200	18 నుంచి 55 సంవత్సరములు	1) ఫ్రీహాండ్ అవుట్ లైన్ మరియు మోడల్ డ్రాయింగ్‌లలో హయ్యర్ గ్రేడ్ లేక గ్రేడ్ II హయ్యర్‌లో పాస్ మరియు 2) టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేటు హయ్యర్ లేక లోయర్‌లో పాస్
19.	మెడికల్ ఆఫీసర్లు (ఎ) అల్లోపతిక్	13	రు. 250-15-400-20-500	18 నుంచి 35 సంవత్సరములు	యం. బి. బి. యస్.లో పాస్
			రు. 250-15-400-20-500	—డిటో—	డి. యం. & యస్: యల్. యం. పి మరియు జి.సి ఐ యం. (మద్రాసు) పాస్
			రు. 200-12-320-16-400	—డిటో—	యల్. ఐ. యం. మరియు జి.పి. ఐ. యం
	బి) ఆయుర్వేదిక్	5	రు. 200-12-300-16-400	—డిటో—	యల్. ఐ. యం. మరియు జి.పి. ఐ. యం జి. సి ఎ యం. బి. ఎ యం. & ఎస్ డి. ఎ. యం. & యస్. లేక బోర్డింగ్ ఆయుర్వేదలో "ఎ" స్థాయిలో రిజిస్ట్రేషన్ గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి. హైదరాబాద్ యివ్వబడిన "ఎ"రాష్ట్ర సర్టిఫికేటు
20.	రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్				
	ఎ) అల్లోపతిక్	5	రు. 120/- ఫిక్సెడ్ పర్సిడీ	18 నుంచి 58 సంవత్సరములు	యల్. యం. పి: యల్. ఐ. యం. జి. పి ఐ. యం.లో పాస్.
	బి) ఆయుర్వేదిక్	21	రు 90-8-150-7-192	18 నుంచి 25 సంవత్సరములు	డిప్లొమా ఆఫ్ కాంపౌండర్స్ లేక డిప్లొమా ఆఫ్ మెడిసిన్ గవర్నమెంటు లేక ఆంధ్ర మెడిసిన్ సర్టిఫికేట్ ఆఫ్ మెడిసిన్ లో కాంపౌండర్ డిప్లొమా
		1	రు 80-4-100-8-140	18 నుంచి 31 సంవత్సరములు	యూ.పి.సి.ఎ.ఎ. (ఎలోపతిక్ అర్హత యస్. యస్. యల్ సి లేక మెట్రిక్ పాస్ లేక పరీక్ష పాస్ లేక పరీక్ష పాస్ లేక పరీక్ష

తపాలా-తపాలశాఖ (ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్)

కావలెను

ముగ్గురు మోటారు వెహికల్ మెకానిక్స్ (స్కిల్డ్)

నివాసస్థలం: హైదరాబాద్. మరియు ఉపయోగపడేటట్లు కావలయును అయితే బారతదేశంలో ఎక్కడికైనా బదిలీ చేయబడవచ్చు

జీతపు స్కేలు:- రు. 110-3-131-4-143 E -4 155 అప్లైన మామూలు అలవెన్సులు

వయస్సు:- 1-7-73 నాటికి 18 మరియు 30 సంవత్సరాల మధ్య

అర్హతలు:- మిడిల్ స్కూలు పరీక్షలో పాస్

కొలమాన ముఖ్యాంశాలు:- 1 సర్వీసులో వున్న ఏరకమైన వెహికల్ అయినా టెస్టుచేసి డ్రైవ్ చేయగలగాలి. మరియు డ్రైవింగ్ లైసెన్సు కలిగి వుండాలి 2 (ఎ) ప్రైమోమూవర్, వర్నియర్ మరియు డయల్ గేజ్ ఉపయోగించగలగాలి. మామూలుగా బి పి. ఇంజనును అనుకూలించడము కి యురెస్పాన్స్ యొక్క వర్కింగ్ నాలెడ్జి కల్గివుండాలి బి) కొత్త పిస్టను మరియు రింగులు పిన్ చేయడం, రాడ్లు మరియు బిగ్ ఎండ్ బేరింగులు కలపడం చేయడం (సి డిస్మాంటిల్, ఓవర్ హాల్ మరియు క్లచ్ లు, రీ ఎసెంబుల్ చేయగలగాలి. (డి) వెహికిల్సు ఏకార్బురేటర్లను ఉపయోగించి అయినా ఓవర్ హాల్ చేయగల్గాలి. (ఇ) వార్మర్ రన్నింగ్ లో పాలు ఏమైనా వెంటనే కలిపి పట్టివేయగల్గాలి. (ఎఫ్) మామూలు బాహ్యపరమైన యొక్క మేజర్ ఎసెంబ్లీ ఏమైనా, అప్పటికి లభ్యమైన పరికరాలతో పూర్తిచేసి, టెస్టు చేయగల్గాలి. మరియు స్పేరింగ్ అసెంబ్లీ సిద్ధపరిచి వర్కింగ్ నాలెడ్జి కలిగివుండాలి. (జి) ఇంజనును స్టార్టుచేయగలగాలి. 3 వాహనముయొక్క ఆక్సిల్ సంక్లిష్ట్ ఎక్విప్‌మెంట్‌లపై మరియు పరికరాలము మరియు స్కిర్డ్ మోటారు వెహికిల్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌తో బిమిలిము లకుండా లోపాలు సరిచేయగల్గాలి. 4 హెవీ ఎండర్సమెంట్ డ్రైవింగ్ లైసెన్సుతో మోటారు మెకానిక్‌లో 3 నుండి 5 సంవత్సరాల ప్రత్యేకానుభవము కలిగివుండాలి. మెకానిక్స్ గ్రేడ్-1 లేక గ్రేడ్-2 లాగా పైన్యంలో అనుభవము కలిగివున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

సెలక్షన్: టేస్టు ఇచ్చుద్వారా జరుగును. ప్రొబేషన్ కాలము: ఒకసంవత్సరం.

సెక్యూరిటీ: రు 300/- లేదా ఉద్యోగమునకు ముందు ఫర్జయింపబడిన ప్రకారము చెల్లించాలి

దరఖాస్తులు పూర్తిచేసి పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్-500001 వారికి 1-11-73 లేదీనాటికి చేరునట్లు పంపాలి.

1. దరఖాస్తు చేయుచున్న ఉద్యోగము, 2. అభ్యర్థియొక్క పూర్తి పేరు, 3 పోస్టులు చిరునామా, 4 పుట్టిన తేదీ (క్రీస్తుశకము) మరియు వయస్సు సంవత్సరములతో. 5. షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగ/ఎక్స్‌సర్వీసుమెన్ కు చెందినవారా: (షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు తెగలు అయినచో వారిపేరు). 6. విద్యార్హతలు 7. ఇతర అర్హతలు 8 ఈ రంగంలో వున్న అనుభవం. 9. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి రిజిస్ట్రేషన్ & వివరములు: ఎక్స్ఛేంజి పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబరు.

ప్రదేశము: దరఖాస్తుదారుని సంతకం

తేదీ:

అయితులు 4 నుండి 8 వరకు ఆధారంగా సర్టిఫికెట్లు అటెస్టెడ్ కాపీలు దరఖాస్తుతో పాటు ఎంపాం. davp /10 674/73.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.





మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

హైదరాబాద్, ఆంధ్రాయగుట్టలోని లాన్ రేటరీ బిల్డింగ్‌లో- ఎయిర్ కండిషనింగ్ డివిజన్, వన్నయి ఇన్‌స్టాల్, పెట్టు మరియు కమిషన్ కొరకు కాంట్రాక్టు ఫారములు ఇచ్చు ఉకు దరఖాస్తులు కమాండర్ వర్క్సు ఇంజనీర్స్, మిడ్‌ఫోర్డ్, సికింద్రాబాద్ వారికి 22-10-1973 నాటికి కొనబడుచున్నవి. ఎస్టిమేటు ఓలువ రు. 1 లక్ష. ఎర్నెస్టుమనీ రు. 6,250/- వివరములకు 10-10-1973 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

dav 683(392 /73

ఈ రిబేటు కాలంలో సీతాకోక చిలుకయొక్క బహుమతి స్కీములో చేరండి.

ఈ కో-ఆప్‌టెక్స్ షోరూములలో దేనినైనా దర్శించండి:

అదోని ఎంపోరియం, దోర నెం 301, పటేలోడి వీధి, పాత బస్టాండు ఎదుట, ఆదోని. కర్నూలు ఎంపోరియం, రాజవీధి కొయిలి వీధి, కర్నూలు చీరాల ఎంపోరియం, మంగళాపురి పేటలో, మెయిన్ రోడ్డు, చీరాల. గుంటూరు ఎంపోరియం శ్రీనివాస బిల్డింగ్స్, అరండల్ పేట, గుంటూరు. గుడివాడ ఎంపోరియం, స్టేట్ నెం. 7. ఉల్లా సరివత్ బిల్డింగ్, పోస్టు ఆఫీసు రోడ్, గుడివాడ. హైదరాబాద్ ఎంపోరియం, 3-3-42/5, కాచిగూడ, స్టేషన్ రోడ్, హైదరాబాద్. హైదరాబాద్ కో ఆప్‌టెక్స్ ఎగ్జిబిషన్-కమ్-షోరూమ్, వి.ఎల్.ఎన్ బిల్డింగ్, న్యూ సైనూర్ కేఫ్ ఎదుట, వాంపల్లి స్టేషన్ రోడ్డు, హైదరాబాద్. కర్నూలు ఎంపోరియం 1/24, మెయిన్ బజార్, చౌక్ బజార్, కర్నూలు. నాగలాపురం ఎంపోరియం, 7-70, బజారు వీధి, నాగలాపురం. (వయా రేణిగుంట (ఆర్.ఎం.ఎస్.) నెల్లూరు ఎంపోరియం, డోర్ నెం. 15/560, ట్రంక్ రోడ్, దివాయిన్ సినిమాహాలు ఎదుట నెల్లూరు. రాజమండ్రి ఎంపోరియం, 9-1-25 వాటర్ వర్క్సు రోడ్, రాజమండ్రి. తెనాలి ఎంపోరియం, 2-1-27, గాంధీ చౌక్, ముక్కోటిస్వామినాయుడు వీధి, తెనాలి. సికింద్రాబాద్ ఎంపోరియం, 4211, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్ ఆర్ ఎస్ తిరుపతి ఎంపోరియం, 11/82, గాంధీరోడ్డు, తిరుపతి. విజయవాడ గవర్నర్ పేట ఎంపోరియం, 27-21-14, కాళేశ్వరరావు రోడ్డు గవర్నర్ పేట, విజయవాడ-2. విజయవాడ పార్క్ రోడ్ ఎంపోరియం, 11-31-28 పార్క్ రోడ్, విజయవాడ-1. మచిలీపట్నం ఎంపోరియం, 90 చిలకలపూడి మార్కెట్, మచిలీపట్నం. బాపట్లపట్నం ఎంపోరియం, 25-8-284 మెయిన్ రోడ్, బాపట్లపట్నం. వరంగల్ ఎంపోరియం 8/1059 నేతన్ రోడ్ వరంగల్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao